# పాలమూరు అలర్ట్..



- దంచి కొడుతున్న ఎండలు
- 42 డిగ్రీల మార్క్ చేరిన టెంపరేచర్
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తలు అవసరం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో 41 డిగ్రీల మార్క్‌ను దాటేశాయి. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా 41.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగతానాలుగు జిల్లాల్లోను 41డిగ్రీలకుపైగా రికార్డు అయింది. ఎండలతో పాటు ఉక్కపోత కూడా ఎక్కువైంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మార్చిలోనే ఎండలు భగభగ మండు తున్నాయి. ఉష్ణోగ్రతలు 41 ది దాటి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. మార్చి ప్రారంభం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో అప్పుడే వడగాలులు వీస్తున్నాయి. ఏప్రిల్ నెలాఖరు వరకు ఎండల తీవ్రత మరింత పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనివల్ల వడదెబ్బ, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వృద్ధులు చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు తీసుకువెళ్లొద్దని చెబుతున్నారు. తప్పనిసరి బయటికి వెళ్లాల్సి వస్తే ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బాడీ డిహైడ్రేట్ కాకుండా నిమ్మరసం. కొబ్బరి బొండం లాంటివి తరచూ సేవిస్తుండాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాధ్యమైనంతవరకు ప్రజలు బయటకు వెళ్లకుండా ఉండాలని చెబుతున్నారు. బయటికి వెళ్లేటప్పుడు టోపీ గొడుగు తప్పనిసరి ధరించాలన్నారు. వడగాలులు వీచే అవకాశం ఉన్నందున బయటకు వెళ్ళొద్దని హెచ్చరిస్తున్నారు.




**ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆదివారం నమోదైన ఉష్ణోగ్రత వివరాలు...**

| జిల్లా | ఉష్ణోగ్రత |
|---|---|
| మహబూబ్‌నగర్ | 41.6 |
| నాగర్‌కర్నూల్ | 41.4 |
| వనపర్తి | 41.0 |
| జోగులాంబ గద్వాల | 41.8 |
| నారాయణపేట | 41.2 |


మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం

### -పర్యవేక్షణ లోపమే గుత్తేదారుల నిర్వాకం



సీసీ రోడ్లకు క్యూరింగ్ చేయని దృశ్యం

**వంగూరు, ఏప్రిల్ 12 ప్రభాతవవార్త:** వంగూరు మండల కేంద్రంలో గత నెలలో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణాలపై అధికారులు పర్యవేక్షణ చేసి పనులు చేపట్టాల్సి ఉండగా అధికారులు నిరక్ష్యం వహించ డంతో గుత్తేదారులు తమ ఇష్టానుసారంగా నిర్మించి చేతులు దులుపుకున్న వైనం శోచనీయంగా మారింది. సిసి రోడ్ల నిర్మాణం చేపట్టిన తర్వాత క్యూరింగ్ అయిన వెంటనే సిసి రోడ్లకు ఇరువైపులా మట్టిని పోసి చదును చేయాల్సి న నిబంధనలు ఉన్నప్పటికీ గుత్తేదారులు మాత్రం సిసి రోడ్లను నిర్మించి వదిలేశారు. రోడ్డుకు ఇరువైపులా నేటికీ కూడా మట్టిని పోయకుండా ఉన్నారంటే అధికారుల నిరక్ష్యానికి నిలువుటద్దంగా వంగూరు మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణమే నిదర్శనంగా కనిపిస్తుంది. మేము ఎలా చేసినా మమ్మల్ని ఎవరు అడిగే వారు లేరు అని ధీమాతో గుత్తేదారులు వారు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టితే వాటిని పర్య వేక్షి ంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా నిర్వహిం చేందుకు అధికారులు చూడాల్సి ంది పోయి గుత్తేదారు లు నిర్మించిన వాటికే అధికారులు మద్దతు పలకడం తో సిసి రోడ్ల నిర్మాణం గుత్తేదారుల ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నారు. మండల అధికారులు అలసత్వం వహించి సిసిరోడ్ల నిర్మాణాలపై పర్యవేక్షణ చేయకపోవడం ఒకే అయితే బిల్లులు చేయాల్సి న పై అధికారులు కూడా సిసిరోడ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిం చకపోవడం విడ్డూరంగా మారింది. ఏది ఏమైనా ప్రజాధనం దుర్వినియోగమైన గుత్తేదారులు లాభాల బాటలో నడిచిన మాకేంటి మాకు వచ్చేది మాకు ఇస్తే చాలు అనుకున్నారేమో ఆ అధికారులు అందుకే పర్యవేక్షణ చేయకుండా తమ విధి నిర్వహణను నిర్వర్తించలేకపోయారని విమర్శలు వెలువెత్తుతు న్నాయి. మండల కేంద్రంలోని సిసి రోడ్ల నిర్మాణాలు ఇలా ఉంటే మారుమూల గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలపరిస్థితి ఎలా ఉంటుందో అధికారుల పర్యవేక్షణ ఎలాఉంటుందో ఊహించడానికి అంతు పట్టలేని స్థితిలో ఉంది. అధికారులు పాలకులు గుత్తే దారులు కుమ్మక్కై సిసి రోడ్ల నిర్మాణాలను తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారా అనే సందేహాలు వెలువడకతప్పడం లేదు. గ్రామ అభివృద్ధి పనులలో నిరక్ష్యం వహించకుండా నాణ్యత లోపించ కుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచి నిర్మాణాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పడాల్సి న అధికార యంత్రాంగం నిరక్ష్య ధోరణిలో నిర్వర్తించడమే గుత్తేదారులకు కలిసొస్తుందని చెప్పుకోవచ్చు.

# భానుడి భగభగ

### ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులు

**అచ్చంపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** భానుడి ప్రతాపం రోజురోజుకు పెరుగుతుండడంతో మరో రెండు రోజులు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఎండలు దృష్టిలో పెట్టుకొని అత్యవసరమైతే తప్పబయటకు రావద్దని అంటున్నారు. మధ్యాహ్న సమయంలో రోడ్లపై చిరు వ్యాపారులు ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చూపిస్తున్నారు. రోడ్లపై చిరు వ్యాపారులు ఎండలో కూర్చొని వ్యాపారం చేసుకునే దృశ్యాలు కనిపిస్తున్నాయి ఎండ తీవ్రత నుండి రక్షించుకోవడానికి నీళ్ల ఎక్కువగా తాగాలని డాక్టర్లు సలహాలు ఇస్తున్నారు. ఉదయం 11 గంటలకు ఎండ తీవ్రత మొదలై సాయంత్రం ఐదు దాటిన ఉష్ణోగ్రత ప్రభావం చూపుతుంది. మధ్యాహ్నం సమయంలో రోడ్లపై జనాలు తిరగడం తక్కువగా కనిపిస్తుంది. చిన్న పిల్లలను ఎండఎండ తీవ్రత కారణంగా బయటకు తీసుకురావద్దని సూచిస్తున్నారు. రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చిరు వ్యాపారులు ఎండ తీవ్రత నుండి తప్పుకోవడా నికి నానా ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. ఇప్పటికైనా చిరు వ్యాపారులకు దుకాణ సముదాయం ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.



ఎండలోనే వ్యాపారం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులు



## ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన జోగులాంబ గద్వాల జిల్లా

- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ చాటి నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీ డియట్ 20252026 విద్యాసంవత్స రానికి గాను జిల్లాలో మొదటి సంవ త్సరం రెగ్యులర్ విద్యార్థులు 3,482 మంది పరీక్షలు రాయగా 2161 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. రెగ్యులర్ విద్యార్థులు 62.06 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మన జిల్లా 18వ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 884 మంది పరీక్షలు రాయగా 612 మంది ఉత్తీర్ణత సాధించి 69.23తో రాష్ట్రంలో నాలుగవ స్థానంలో నిలిచామన్నారు. ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాలో మొత్తం జనరల్ విద్యార్థులు 2994 మంది పరీక్షలు రాయగా, 2186 మంది ఉత్తీర్ణత సాధించి 73.01తో రాష్ట్రంలో మనజిల్లా 14వ స్థానంలో నిలిచిం దన్నారు. ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 706 మంది పరీక్షలు రాయగా 532 మంది ఉత్తీర్ణత సాధించి 75.04తో మన జిల్లా రాష్ట్రంలో 13వ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు రావడంతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు, డిఐఈఓ హృదయ రాజ్, ఇంటర్ విద్య యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు, అధ్యాపకులు వచ్చే ఏడాది కూడా మంచి ఫలితాలు వచ్చేలా తమ కళాశాలలలో విద్యార్థులకు బోధన చేయాలన్నారు. ప్రణాళికతో ముందుకెళితే 20262027 విద్యా సంవత్స రంలో ఇంటర్ ఫలితాల్లో మన జోగులాంబ గద్వాల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపవచ్చున్నారు. ఆ దిశగా ఇప్పటి నుంచే కృషి చేయాలని కలెక్టర్ ఇంటర్మీడియట్ అధికారులకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## బెస్ట్ అవేలబుల్ స్కీమ్ రద్దును ప్రభుత్వం విరమించుకోవాలి

- 34 వేల మంది ఎస్సీఎస్టీ దళిత గిరిజన విద్యార్థులను రోడ్డుపాలు చేయొద్దు : మాజీ జడ్పీ వైస్ చైర్మన్ డా. కొడుగల్ యాదయ్య



**జడ్చర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** దళిత గిరిజన విద్యార్థులు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ప్రవేట్ పాఠశాలలో కార్పొరేట్ విద్య ఉచితంగా చదువుకోవడం కోసం గత 17 సంవ త్సరం నుండి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కొనసాగడం జరుగుతుందని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కౌడుగల్ యాదయ్య తెలిపారు. దీని ద్వారా ఎస్సి విద్యార్థులు 1వ తరగతి 5 వ తరగతిలో ఎస్టీ విద్యార్థులు 1వ, 5వ, 8తరగ తులలో రాష్ట్ర వ్యాప్తంగా 238 స్కూళ్లలో ప్రవేశం కలుగుతుంద న్నారు. ఈ పథకం ద్వారా ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న ప్రతి విద్యా ర్థికి ప్రతి సంవత్సరం రూ. 28 వేలు, 6వ తరగతి నుండి10 వ తరగతి వరకు విద్యార్థులకు రూ. 42వేలు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 238 పాఠశా లకు కేసీఆర్ ప్రభుత్వం అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధి కారాంలోకి వచ్చి 28నెలలు కావస్తున్నాఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వడం లేదని మండిపడ్డారు. 34వేల మంది విద్యార్థులకు 218 కోట్ల రూపాయలు 238ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలకు బాకీ పడడం జరిగిందన్నారు. బాకీ పడ్డ రూపాయలు చెల్లించకుండా రాష్ట్ర విద్యాశాఖ

-మిగతా4లో..

# విద్య, వైద్య రంగాల అభివృద్ధే లక్ష్యం

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి
- పాఠశాలలో ఎమ్మెల్యే తనయుడు హితేష్‌రెడ్డి లైబ్రరీ ఏర్పాటుకు ముందడుగు..

**రాజాపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తనయుడు జనంపల్లి హితేష్ రెడ్డి తన స్నేహితుల ఆధ్వ ర్యంలో ఆదివారం రాజాపూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నూత న లైబ్రరీ ఏర్పాటుకు ముందుకు రావడం స్థానికంగా ప్రశంస నీయంగా నిలిచింది. ఈ సందర్భంగా హితేష్ రెడ్డి తన మిత్రబృందంతో కలిసి పాఠశాలను సందర్శించారు. పాఠశాల యాజమాన్యం, మండల నాయ కులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా హితేష్ రెడ్డి చిన్న వయసులోనే సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇంత గొప్ప మనసుతో ముందుకు వచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుండి విద్య, వైద్య రంగాల అభివృద్ధి ప్రధానలక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే ఉద్దేశంతో జడ్చర్ల నియోజకవర్గంలో త్రిబుల్ ఐటీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయాలను మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారని, వారి ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తన కుమారుడికి గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యను అభ్యసించే విద్యార్థులు కూడా గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కృషితో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



హితేష్‌రెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థులు

## గ్రామపంచాయతీల్లో

# పట్టపగలే విద్యుత్ వెలుగులు

- పత్రికల్లో వచ్చిన పత్తాలేని విద్యుత్ అధికారులు

**నవాబుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు సర్పంచుల విద్యుత్ అధికారుల నిరక్ష్యం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిరక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పత్రికల్లో పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు అని పత్రికల్లో వచ్చిన నిమ్మకు నీరెత్తినట్టుగా ఆదమర్చి నిద్రమత్తులో ఉన్నట్టు మండల విద్యుత్ అధికారులు వీధిదీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది, కార్యదర్శులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో వీధి దీపాలు నిరం తరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండ డంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృధా అవుతున్నది. ఫలితంగా విద్యుత్ శాఖ, గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రత్యేక లైన్లు విద్యుత్ వైర్లు లేక, ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేలకోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సి న సంబంధిత అధికారులే నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లోపంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతుంది. జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలని అవసరమైన చోట విద్యుత్ లైట్లకు సపరేటు విద్యుత్ వైర్లు బిగించి సమస్యను పరిష్కరించేలా చూస్తారా లేక ప్రజాధనాన్ని ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిద్రపోతారా ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సి ందే.



పట్టపగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు

## అన్నాసాగర్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



జక్కుల శ్రావణి (ఫైల్)

**భూత్పూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఇంటర్‌లో ఫెయిల్ అయ్యానని మనస్థాపం చెంది ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసు కున్న విషాదకర సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. అన్నాసాగర్‌కు చెందిన జక్కుల అంజనేయులు కూతురు జక్కుల శ్రావణి(17) భూత్పూర్ ప్రభుత్వ జూనియర్‌లో సీఈసీ చదివి పరీక్షలు రాయగా, ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో శ్రావణి రెండు సబ్జెక్టులు తప్పడంతో మనస్థాపం చెంది ఆదివారం సాయంత్రం శ్రావణి ఇంట్లో ఎవరూ లేనిది చూసి ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. భూత్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ ద్వితీయలో మొత్తం80మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 33 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఇదేవిధంగా ఇంటర్ ప్రథమలో 100 మంది పరీక్షలు రాయగా, 45మంది ఉత్తీర్ణులయ్యారు.

## జూరాల జలాశయంలో దూకి యువకుడు ఆత్మహత్య

### జలాశయంలో గాలింపులు.. ఇంకా దొరకని ఆచూకి



గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

**ధరూర్ ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద జూరాల జలాశయంలో దూకి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ధరూర్ ఎస్సై నందీకర్ ఆధ్వర్యంలో జలాశయంలో దూకిన యువకుడి కోసంగాలింపు చర్యలు చేపట్టారు. తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల కు చెందిన చాణక్య(26) హెటిరో ఫార్మాలో పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం జూరాల ప్రాజెక్టు 51వ గేటు వద్ద బ్యాక్ వాటర్ లోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. 51వగేటు వద్ద మృతుడి ద్విచక్ర వాహనాన్ని గుర్తించి నట్లు చెప్పారు. ఆదివారం ధరూర్ ఎస్ఐ నందీకర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక శాఖ సిబ్బంది, స్థానిక జాలర్ల సాయంతో జూరాల ప్రాజెక్టులో గాలింపు చర్యలు చేపట్టారు. మృతుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



యువకుడి కోసం గాలింపు నిర్వహిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

# ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం

**• ఆరు గ్యారెంటీల పథకాల అమలులో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం • సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**



సంస్మరణ సభలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి



సభకు హాజరైన ప్రజలు

**వీపనగండ్ల ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** దేశంలో పేదలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తి వేసే ప్రయత్నంలో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఏమో ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేయకుండా అబూతపు మాటలతో కాలయాపన చేస్తుంది అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం నాడు వీపనగండ్ల మండలంలోని బొల్లారం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ నాయకురాలు మండ్ల అరుణ సంస్మరణ సభకు ఆమె హాజరయ్యారు. ఈ సభ వీపనగండ్ల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి దొడ్ల బాల్‌రెడ్డి అధ్యక్షతన జరగగాఈ సమస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ పేదలకు ఉపాధినిస్తూ రోజువారి పని కూలీలకు దొరుకుతున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం ఏదైతే ఉన్నదో దాన్ని ఎత్తివేసే ప్రయత్నం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తుందని దాన్ని పేద మధ్యతరగతి కూలీలు ఏకమై ఆ చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆమె తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి సర్కారు ఏదైతే పరిపాలన కొనసాగిస్తుందో ఆపరిపాల ప్రజలకు ఆమోదయోగ్యంగా లేదని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే ఆరు గ్యారెంటీల హామీ పథకం ఇచ్చిందో అందులో రెండు పథకాలు మహిళలకు ఉచిత బస్సు దీప పథకంలో భాగంగా 200 యూనిట్ల విద్యుత్తు బిల్లు ప్రభుత్వమే కట్టడం ఈ రెండు పథకాలు తప్ప మిగతా నాలుగు పథకాలు అమలకు నోచుకోలేదని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణలో వాళ్ళు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోగా కేరళలో అమలవుతున్న పథకాలను తెలుసుకోకుండా అక్కడ వెళ్లి ఇటీవల ఎన్నికలలో సిఎం రేవంత్ రెడ్డి అబద్ధాల మాటలు మాట్లాడరని ఆమె తెలిపారు. అక్కడ రైతులకు 3000 రూపాయలు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు వేయి రూపాయలు బోనస్ ఇస్తున్న సంగతి ఆయనకు తెలియకపోవడం విచారకరమని ఆమె అన్నారు. మరి తెలంగాణలో గిట్టుబాటు ధర తక్కువ రేటు ఇస్తూ అందులో సన్న వడ్లకే 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని మరి లావొడ్లు పండించిన రైతులు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకపోగా వారిని మోసపూరిత మోస మాటలతో మభ్యపెడుతున్నారని అదేవిధంగా వివిధపథకాలు అమలుచేయకపోగా మోసపూరితమైనటువంటి మాటలతో మభ్యపెడుతున్నారని ఆమె తీవ్రంగా విమర్శించింది. మహిళలకు ఏదైతే అరుణమ్మ లాంటి మహిళా కార్యకర్త ఎలాంటి సమస్యలు ఉన్నావారికి అండగా నిలబడి ఆసమస్య పరిష్కారానికి ముందుండి కృషి చేసే అరుణమ్మ లాంటి కార్యకర్తలు తయారు కావాలని అప్పుడే ఆమెకు నిజమైనటువంటి నివాళులు అర్పించిన వారం అవుతామని ఆమె అన్నారు. ఆమెతోపాటు సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి జబ్బార్ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి ఏ భాస్కర్ రెడ్డి కిల్లె గోపాల్ నాగిరెడ్డి మండ్ల కృష్ణయ్య కొండారు సర్పంచ్ ధర్మ తేజ మాజీ సర్పంచ్ నల్ల పోతుల గోపాల్ గోపాల్పేట సర్పంచ్ దొడ్డ కవిత జిల్లా కమిటీ సభ్యుడు బాల్య నాయక్ వంక కృష్ణయ్య బాల గౌడ్ తదితరులు తండా మాజీ సర్పంచ్ భూపతి నాయుడు అరుణ కుటుంబ సభ్యులు సంస్మరణ సభలో పాల్గొనడం జరిగింది. అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు కాకం ఆంజనేయులు వల్లభాపురం శ్రీనివాసులు వెంకటస్వామి ఆధ్వర్యంలో పాటలు పాడారు. ఈ సభకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున అభిమానులు పార్టీ శ్రేణులు హాజరు కావడం జరిగింది.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**• త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు • దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



**దేవరకద్ర, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ఫలాలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. పేదలందరికీ సొంతంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతంగా అమలు అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ తొలి దశ పథ కంలో దేవరకద్ర నియోజకవర్గానికి మంజూరైన మొత్తం ఇందిరమ్మ ఇండ్లలో 70శాతానికి పైగా పూర్తయ్యాయని ఆయన తెలిపారు. మిగతా లబ్ధిదారులు కూడా వేగంగా ఇల్లు కట్టుకోవాలని సూచించారు. అతి త్వరలోనే ఏప్రిల్, మే, నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. నిజమైన అర్హులకే పథకాలు చేరేలా లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా తయారు చేస్తున్నామని గుర్తు చేశారు.

## క్రీడల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం

**• దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



**దేవరకద్ర, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, క్రీడల్లో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతామని, యువత విద్యతో పాటు, క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ వార్తా పత్రికతో మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అన్ని రంగాల్లో ముందుండి రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. క్రీడలకు, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## 14న కరాటే కలర్ బెల్ట్ ర్యాంకింగ్ టెస్టు

**లింగాల, ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఆత్మ రక్షణ క్రీడైనా కరాటే విద్యార్థుల నైపుణ్యం, జ్ఞానం, అనుభవ స్థాయి సూచించడానికి నిర్వహించే కరాటే కలర్ బెల్ట్ ర్యాంకింగ్ పరీక్ష మండల కేంద్రమైన బల్మూర్ లో ఏప్రిల్ 14న నిర్వహిస్తున్నట్లు బ్లాక్ బెల్ట్ డాన్2 మాస్టర్, కోచ్ ముఖేష్ మాస్టర్ తెలిపారు. ఆదివారం లింగాలలోని ముఖేష్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీలో కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ ప్రతిభ పరీక్షకు సమాయత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు పొందిన నీహెన్ షోడోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీచే మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల హై స్కూల్ ఆవరణలో గత ఒక సంవత్సరం నుండి కరాటే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా గత 6 నెలలనుండి బలమూరు మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో విద్యార్థులకు, యువతీ యువకులకు కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. బ్లాక్ బెల్ట్ డాన్6 గ్రాండ్ మాస్టర్, చీఫ్ ఇన్స్ స్ట్రక్టర్, సీనియర్ ఎగ్జామినార్, ఫౌండర్ ఏర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఎ.రవి ఆధ్వర్యంలో గతంలో రెండు సార్లు లింగాలలో కరాటే నైపుణ్య పరీక్ష నిర్వహించగా ఈసారి బల్మూరు మండల కేంద్రంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కరాటే బెల్ట్ కాంపిటీషన్‌లో యెల్లో, ఆరంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ బెల్ట్‌టెస్టులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి కలిగిన కరాటే క్రీడాకారులు ఆధార్ జిరాక్స్ కాపీ, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో గతంలో ఏదైనా గ్రేడ్ బెల్ట్ పొంది ఉంటే ఆ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ తీసుకొని ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 9 గంటల వరకు సమర్పించాలని కోరారు. పరీక్షలో ప్రతిభ ఆధారంగా వివిధ విభాగాలలో బెల్టు, మెడల్స్, గుర్తింపు పత్రాలు అందచేయ నున్నట్లు తెలిపారు. వివరాలకు 7780301534 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఆర్‌వి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** దేవరకద్ర మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా దేవరకద్ర మండలానికి చెందిన తాటికొండ సత్యనారాయణ యొక్క ఆర్.వి ఫంక్షన్ హాల్‌ను ఆదివారం ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి మనవడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, గ్రామస్తులు, నాయకులు, చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు ఉషన్న, గ్రామ ప్రజలు, ఆలయ పూజారులు నాగరాజు నాగభూషణ్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు వయోవృద్ధు డేకేర్ సెంటర్ ప్రారంభోత్సవం

**ఎంపికైన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ**




నూతనంగా ప్రారంభించబోయే డేకేర్ సెంటర్

**గద్వాల ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** సోమవారం 13వ తేదీన జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవం మరియు ఎంపికైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడునని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2:00 గంటలకు సెకండ్ రైల్వే గేట్ సమీపంలో ఉన్న వయోవృద్ధుల డేకేర్ సెంటర్ ప్రారంభోత్సవ అనంతరం ఎంపికైన లబ్ధిదారులకు సహాయ ఉపకరణాలు అందజేయబడతాయని ఆయన తెలిపారు. డేకేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి మరియు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి వయో వృద్ధులు మరియు ఎంపికైన దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



గాయత్రి
బైపిసి (923)



ఉషారాణి,
ఒకేషనల్(980)



అనూష
ఒకేషనల్(489)

**ఆత్మకూర్ ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రకటించిన ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. కళాశాలలోని బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని గాయత్రి 923 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగా ఎంపీసీ విభాగంలో జగదీష్ 864 మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకును సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ సైదులు లెక్చరర్ విశ్వేశ్వర్ తదితరులు తెలిపారు. అంతేకాకుండా కళాశాలలోని ఒకేషనల్ విభాగానికి చెందిన ఉషారాణి ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించగా ప్రథమ సంవత్సరం పూర్తి చేసినటువంటి అనూష 500 మార్కుల గాను 489 మార్కులు సాధించి కళాశాల పేరు ప్రతిష్టలు నిలిపినట్లుగా వారు పేర్కొన్నారు. ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత సంవత్సరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 77 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని 62 పర్సంటేజీ సాధించి వనపర్తి జిల్లాలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతిష్టలు నిలపడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

## టాపర్లుగా నిలిచిన మద్దూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



సి. భవాని(481) సీఈసీ
మొదటి సంవత్సరం



బైరం అనూష (963)
బైపిసి సెకండియర్

**మద్దూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంచి ప్రతిభ కనబరిచింది. ముఖ్యంగా ఈసారి మహిళా విద్యార్థులే టాపర్లుగా నిలవడం విశేషం. కళాశాల నుండి 230 మంది పరీక్షలకు హాజరు కాగా, 157 మంది ఉత్తీర్ణులై 68 ఫలితాలు నమోదు అయ్యాయి. మొదటి సంవత్సరం 67, రెండవ సంవత్సరం71 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరం బైపీసీలో బైరం అనూష 963 మార్కులతో కళాశాల ప్రథమ స్థానం దక్కించుకోగా, మొదటి సంవత్సరం సీఈసీలో సి. భవాని 481 మార్కులతో మొదటిస్థానంలో నిలిచారు. విద్యార్థులు, అధ్యాపకుల సమిష్టి కృషితో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ప్రిన్సిపాల్ నుజహత్ నదీమ్ తెలిపారు.

## గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకే ఖేల్ మహోత్సవం

**బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి**



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా అధ్యక్షులు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం మండల స్థాయి క్రీడల నిర్వహణలో 3వ రోజు ఆదివారం మహబూబ్‌నగర్ గ్రామీణ మండల ముగింపు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత యువతలోని నైపుణ్యాన్ని వెలికితీయడం కోసం క్రీడా మహోత్సవాలను నిర్వహిస్తోందని అన్నారు. యువత కంప్యూటర్ యుగంలో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇలాంటి క్రీడల వల్ల యువతలో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని ఉద్ఘాటించారు. ఈ మహోత్సవంలో భాగంగా అప్పయ్యపల్లి, జమిస్తాపూర్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. అప్పయ్యపల్లి జట్టు 135 పరుగులు చేసి జమి స్తాపూర్ ముందు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్య సాధనలో జమిస్తా పూర్ టీమ్ 95 పరుగులు చేయగా అప్పాయిపల్లి విజయం సాధించింది. కార్యక్రమంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కే. సతీష్ కుమార్, పోతులరాజేందర్‌రెడ్డి, దేశం మహేష్‌గౌడ్, మండల అధ్యక్షులు బొంగుగంగన్న, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేందర్‌రెడ్డి, రాజుగౌడ్, జాముశ్రీనివాస్, బి.ఆర్.సి., మల్లేష్‌యాదవ్, మీసాల రాము, సికిందర్, శేఖర్, శ్రీను పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయంలో గ్రామాలలో అంతర్గత రోడ్లకు మహర్దశ

**• సూరాపూర్ సర్పంచ్ శేఖర్ నాయక్**



సిసి రోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు

**లింగాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** గ్రామాలలో, పట్టణాలలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అంతర్గత రోడ్లకు మహర్దశ వచ్చిందని సురాపూర్ సర్పంచ్ శేఖర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సూరాపురం గ్రామంలో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ సహకారం అదేవిధంగా మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు చొరవతో సిసి రోడ్డు పనులు, పలు అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నల్లమల వాసి అచ్చంపేట శాసనసభ్యులు డా.వంశీకృష్ణ నేతృత్వంలో అచ్చంపేట నియోజకవర్గ ప్రతి గ్రామం సర్వతో ముఖాభివృద్ధి చెందుతూ పల్లెలు ప్రగతిపథంలో సాగుతున్నాయని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల సత్వపరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒరూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ సమర్థవంతమైన పాలనలో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతున్నదని అన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాన్ని మారుమూల గ్రామాలు, తండాలలో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పటిష్టతకు పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

**• పుడమి ఫౌండేషన్ రెండవ దశ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం**
**• మహనీయుల బాటలో నడిచినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుంది**
**• చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా చైర్మన్ అశోక్ కుమార్**



రక్తదానం చేస్తున్న యువకులు

**మక్తల్ టౌన్, ఏప్రిల్12 ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఫౌండేషన్ చైర్మన్ జె.వెంకటపతిరాజు మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు నిలవాలని అన్నారు. రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణపేట జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అశోక్ ఈ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ రక్తదానం శిబిరాన్ని ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జ్యోతిబాపూలే డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కోరారు. అలాగే రక్తదానం చేయడం వల్ల మనం ఒకరి ప్రాణాలు కాపాడిన వాళ్లమవుతామని, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన కూడా పుడమి ఫౌండేషన్ కు అభినందనలు తెలియజేశారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలలో కూడా పుడమి ఫౌండేషన్ చురుకుగా ఉంటూ విద్యా వ్యవసాయంలో కూడా రైతులకు నూతన మేలుకువలు సలహాలు సూచనలు చేయడంలో ఫౌండేషన్ ముందుకెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ కౌన్సిలర్ రాజశేఖర్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడునీలప్ప, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీ రాజు, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, భూట్టో, బాల రాజ్, అఫ్రోజ్, బి.వెంకటేష్, బాబు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బి.సురేష్, రాజేష్, బీరప్ప, తరుణ్, నవీన్ పాల్గొన్నారు.

## 14న అంబేద్కర్ జయంతి వేడుకలు

**గద్వాల ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు ఈ నెల 14న రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10:00 గంటలకు గద్వాలలోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ చౌక్ వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్నికుల, ప్రజా, విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయ మిత్రులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేస్తున్న దృశ్యం

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నంబిరాజు ఎంపిక కావడంతో ఆదివారం ఉమ్మడి జిల్లా చా త్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ముందుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైష్ణవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూ దత్తు భాస్కర్, మహబూబ్నగర్ జిల్లాఅధ్యక్షులు ముకుందం, ప్రధానకార్యదర్శి ముద్దు వెంకటేష్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, కోశాధికారినరసింహస్వామి, సభ్యులు శ్రీకృష్ణ, వెంకట రంగయ్య, మధు, రమేష్, బాబు, వెంకటేశ్వర్లు, సింహయ్య, రఘురామయ్య, కేశవయ్య, రఘురాం పాల్గొనారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

**• ఉత్సాహంగా హ్యాపీ సండే**




చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, కరాటే విద్యార్థులు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగాఆదివారం ఉదయం హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబ్‌నగర్ స్టేడియం కమాన్ కొత్త బస్టాండ్ ప్రధానరోడ్డు కూడలి వద్ద మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక /డాన్స్ కార్యక్రమాలు, మ్యాజిక్ షో, కరాటే షో, యోగ ఆసనాలు, మిమిక్రీ షో ఘనంగా ఏర్పాటు చేశారు. స్వయం సంఘాల సభ్యుల ద్వారా స్టాళ్లను ఏర్పాటు చేసి వారు తయారు చేసిన పౌష్టిక ఆహార పదార్థాలను, ఇతర వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వడ్డేపల్లిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం



**వడ్డేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా. ఎస్.ఏ సంపత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ నీలి శ్రీనివాస్, వడ్డేపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకు లు దేవేంద్ర, మైనారిటీ విద్యార్థి నాయకులు నవాజ్ తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## ఉప సర్పంచుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ జలీల్



నియామక పత్రం అందుకుంటున్న షేక్ జలీల్

**తాడూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ఉప సర్పంచుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తాడూరు మండలం పాపకల్ గ్రామ ఉపసర్పంచ్ షేక్ జలీల్ నియామకమయ్యారు. ఈ మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోట్ల కార్తీక్ షేక్ జలీల్ కో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలోఉప సర్పంచులుముందంజలో ఉండాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా తెలకపల్లి ఉపసర్పంచ్ వారణాసి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా షేక్ జలీల్ మాట్లాడుతూ తనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేటితో తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు.

### ఇంటర్ ఫలితాల్లో శాంతినగర్ విద్యార్థి ఝాన్సీ ప్రతిభ



తల్లిదండ్రులతో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని ఝాన్సి

**వడ్డేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో వడ్డేపల్లి మున్సిపాలిటీకి చెందిన ఝాన్సీ అత్యధిక మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది. జడ్చర్ల గురుకుల పాఠశాలలో బైపీసీ చదువుతున్న ఝాన్సీ 1000మార్కులకు గాను 990మార్కులు సాధించి కళాశాలకు టాపర్‌గా నిలిచింది. అద్భుత ప్రతిభను కనపరిచినందుకు జమ్ములమడుగు కాలనీ వాసులు, అధ్యాపకులు, మిత్రులు విద్యార్థికి అభినందనలు తెలిపారు. విద్యార్థిని తల్లితండ్రులు ఎగ్ చపాతి బండి నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. తమ కష్టానికి తగిన ఫలితం తెచ్చినందుకు తల్లితండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేసారు.

## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర మొదటి ర్యాంక్ సాధించిన ఊర్కొండపేట విద్యార్థిని షగుఫ్త నాజ్



రాష్ట్ర మొదటి ర్యాంక్ సాధించిన షగుఫ్త నాజ్

**ఊర్కొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామానికి చెందిన షగుఫ్త నాజ్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానాన్ని దక్కించుకుంది. కల్వకుర్తి పట్టణంలోని ఒక ప్రైవేటు కళాశాలలో బైపీసీ (మొదటి సంవత్సరం) విభాగంలో విద్యను అభ్యసిస్తున్న ఈమె, మొత్తం 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ సంద ర్భంగా విద్యార్థిని షగుఫ్త నాజ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన చదువు, తల్లిదండ్రుల ప్రోత్సా హం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే తనకు ఈ మార్కులు సాధ్యమయ్యాయని తెలి పారు. నిరంతర కృషి ఉంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా రాష్ట్ర స్థాయిలో సత్తా చాటవచ్చు ని ఆమె నిరూపించారు. రాష్ట్ర స్థాయిలోనే టాపర్‌గా నిలిచిన షగుఫ్త నాజ్‌ను కళాశాల యాజమాన్యం, కుటుంబ సభ్యులు, కల్వకుర్తి పట్టణ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థిని ఇంతటి ఘనత సాధించడం పట్ల తండ్రి అబ్దుల్ సమీ, ఊర్కొండ మండల ప్రజలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వెలుబడిన ఇంటర్మీడియట్ ఫలితాలు

**వెల్దండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థులు తమ సత్తా చాటారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసీ 62 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. రెండవ సంవత్సరంలో 72 మంది విద్యార్థినీలు పరీక్ష రాయగా 35 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులు కాగా, మోడల్ పాఠశాలలో 91 మంది విద్యార్థులకు 61 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండవ సంవత్సరంలో 72కు 42 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 65 మందికి 15 మంది ఉత్తీర్ణులు కాగా, రెండవ సంవత్సరంలో 57 మందికి 24 మంది ఉత్తీర్ణత సాధించి 42 శాతం సాధించారు. సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల విద్యాలయంలో మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 71 శాతం, బైపీసీలో 61.5 రెండవ సంవత్సరం ఎంపీసీలో 74 శాతం, బైపీసీ గ్రూపులో 89 విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు తెలిపారు.

## మెరిసిన విద్య కుసుమం

### -స్టేట్ ర్యాంక్ సాధించి గురుకులాలకే వన్నెతెచ్చిన వంగూరు మండల విద్యార్థిని



రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన జయశ్రీ

**వంగూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలలో చదివించే స్థోమత లేకపోయినా తమ బిడ్డ భవిష్యత్తు బాగుపడాలని లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలకు పంపించిన ఆ తల్లిదండ్రుల ఆశయ సాధనను నెరవేర్చడానికి ఇష్టంతో కష్టపడి చదివిన విద్యార్థిని రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించి గురుకు లాలకి వన్నెతెచ్చింది. ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న పున్నమల్ల జయశ్రీ విద్యార్థిని 440కి గాను 437 మార్కులు సాధించి తన సత్తాను చాటింది. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నప్పటికీ తన బిడ్డ చదువులో రాణించి ఉన్నత స్థానంలో ఉండాలని ఆశించిన అ తల్లిదండ్రులకు సంతృప్తి చెందే విధంగా మార్కులుసాధించింది. వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామానికి చెందిన రాముల మ్మ, రాముల దంపతులకు ముగ్గురు సంతానం వారిలో జయశ్రీ చిన్నకూతురు. జయశ్రీ పదవ తరగతి వరకు తెల్కపల్లిలోని గురుకుల పాఠశాలలో చదువుకొని 530 మార్కులను సాధించింది. వంగూరు మండలంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో చేరి విద్యను అభ్యసించింది. విద్యను నేర్చుకోవడానికి పేదరికం అడ్డు కాదని పట్టదులతో చదువుకొని రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి నిరూపించింది విద్యార్థిని జయశ్రీ. కార్పొరేట్ పాఠశాలలకుదీటుగా ప్రభుత్వ పాఠశాలలోవిద్యను అందిస్తూ విద్యార్థులు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని దానికి నిదర్శనంగా జయశ్రీ నిలిచిందన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన హర్షవర్ధన్

**బాలానగర్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రానికి చెందిన నర్సింహులు, అనిత దంపతుల పెద్ద కుమారుడు హర్షవర్ధన్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచాడు. నల్గొండ జిల్లాలోని కనగల్ సీఓఈ సోషల్ వెల్ఫేర్ కళాశాలలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న హర్షవర్ధన్, ఆదివారం విడుదలైన ఫలితాల్లో 440 మార్కులకు గాను, 437 మార్కులు సాధించాడు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే నరసింహులు కొడుకు హర్షవర్ధన్‌ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. హర్షవర్ధన్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## ఇంటర్ ఫలితాలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ



జి.నరేష్, బైపిపి (959)



పిచరణ్, బైపిపి (966)

**మదనాపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం వెలువడినఇంటర్మీడియట్ ఫలితాలలో తమ సత్తా ప్రదర్శించారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తమ విద్యార్థులు మార్కులుసాధించారని ప్రిన్సిపల్ ప్రమోద తెలిపారు. మార్కులు సాధించిన వారిలో సెకండ్ ఇయర్ ఎంపీసీలో యన్.రామన్ కుమార్ 965/1000, కె.బన్నీ 957/1000, ఎస్.సాయిరామ్ 956 /1000, బైపీసీ లో పి.చరణ్ 966/1000, జి.నరేష్ 959/1000, ఇ ఆంజనేయులు 957/1000, మార్కులు పొందారని వివరించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో యస్.పవన్ 452/470, వి.చరణ్450 / 470, బైపీసీ లో జె.లోకేష్ 403/440, యస్.ద్రవిడ్ 395/440, పి. సిమోన్ 394/440 మార్కులుసాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన సాయినాథ్ గౌడ్

**ధన్వాడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని గున్ముక్ల గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థి సాయినాథ్ గౌడ్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. నారాయణపేట మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న సాయినాథ్ గౌడ్ మొత్తం 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక గుర్తింపు పొందాడు. పేదరికాన్ని అధిగమిస్తూ కష్టపడి చదివిన సాయినాథ్ ఈ విజయం సాధించడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్న ఆయన ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుతూ ఈ స్థాయికి చేరుకున్నట్లు గురువులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు సైతం ఆయన ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

## ఇంటర్ ఫలితాలలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన నిఖిల్

**వీపనగండ్ల ఏప్రిల్12, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలానికి చెందిన జోల్లు నిఖిల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించాడు. ఆదివారం నాడు విడుదలైన ఇంటర్ ఫలితాలలో మొత్తం 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి ప్రతిభ చాటాడు. హైదరాబాదులోని నారాయణ జూనియర్ కాలేజ్ రావిర్యాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న నిఖిల్ చిన్న వయసులోనే అరుదైన విజయం అందుకోవడం గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నాడు. నిఖిల్ తండ్రి జొల్లు గంగన్న తల్లి గిక్కి శ్యామల ఇద్దరూ ఉపాధ్యాయులే కావడంతో వారి మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో చదువుతూ ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించడం తో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మరియు గ్రామవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిఖిల్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గ్రామస్తులు అభినందించారు.

## వీపనగండ్ల ప్రభుత్వ కళాశాలలో 92.59 శాతం ఉత్తీర్ణత



రిషి ఎంపీసీ ప్రథమ సంవత్సరం

**వీపనగండ్ల ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 92.59 శాతం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు 67.10 ఉత్తీర్ణత సాధించినట్లు వీపనగండ్ల ప్రిన్సిపాల్ శివకుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం నాడు ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా అందులో వీపనగండ్ల ప్రథమ సంవత్సరం చదివిన విద్యార్థులు 54 మంది పరీక్షకు హాజరకాగా 50 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ద్వితీయ సంవత్సరం 69 మందిపరీక్షకు హాజరుకాగా 67మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రథమ సంవత్సర విద్యార్థులు వై. రిషి 470 మార్కులకు గాను 454 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది ఎస్ అంజలి 1000 మార్కుల గాను 929 సాధించి ఎంపీసీ గ్రూపు ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం గాను ఎం ప్రహర్తిక వేయి మార్లడ్డాను 974 మార్కులు ఎస్ అంజలి 1000 మార్కులకు గాను 929 మార్కులు ఎంపీసీ గ్రూపులో సాధించి కాలేజీ టాపర్గా నిలిచినట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో జాగృతి ప్రభజనం

### మరోసారి సత్తా చాటిన జాగృతి కళాశాల విద్యార్థులను అభినందించిన కళాశాల యజమాన్యం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యజమాన్యం

**వనపర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఆదివారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో మరొకసారి ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం (బైపీసీ) విభాగంలో హెచ్.అనూష 1000 మార్కులకు 994, ఎన్.అర్చన 993, (ఎంపీసీ)విభాగంలో కె.అపూర్వ 1000 మార్కులకు గాను 992, త్యాగరాజు 992, ఇందు 991, పి.లావణ్య 990, (ఎం ఈ సి)లో యశ్వంత్ 965, సిఈసిలో ఎం.శ్రీలత 954 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయ డంకా మోగించారు. మొదటి సంవత్సరం (బైపీసీ)లో ఉజ్మా హజారా 440 మార్కులకు గాను 438 రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ మార్కులను సాధించి మరొకసారి వనపర్తి జిల్లాలో సత్తాను చాటారు. అదేవిధంగా ఎం.హరీష్ 437, ఎస్.స్వప్న 437, ఎం.అశ్విని 435, ఎంపీసీ లో 470 మార్కులకు గాను కె.హేమలత 466, ఎస్.గాయత్రి 466, ఎ.సాయిచరణ్ తేజ 465 రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. (ఎం ఈ సి) విభాగంలో శ్రావణ్ కుమార్ 460,1 సిఈసిలోడి .ప్రణిత 491, వి.శ్రావణి 482 మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్లుగా నిలిచారని తెలియజేయుటకు ఎంతో సంతోషిస్తున్నామని కళాశాల యాజమాన్యం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ డా. అంబటి వినోద్ కుమార్, యజమాన్య సభ్యులు భాస్కర్ , శ్యామ్ కుమార్, సత్యనారాయణ బొకె, శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో భాగం గా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో, స్టేట్ ర్యాంకులను, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అత్యధిక ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని తెలియచేయుటకు ఎంతో సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన స్కాలర్స్



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

**వనపర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** నిన్న ప్రకటించిన ఐపిఇ 2026 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో గతంలో మాదిరిగా ఎంపిసి, బైపిసి గ్రూపులలో విజయ దుందుభి మ్రోగించిన స్కాలర్స్ విద్యార్థులు. ద్వితీయ సంవత్సరం బైపిసి లో బి. మహాలక్ష్మి 993, అలీషాసాజి 992, సుస్మిత 991, బాంధవి 990 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిఇ లో కె.నర్మద 992, కె.శిరిష 991, కె.లలిత 989 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసి లో టి.శ్రావణి 771 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో డి. పల్లవి 437, నిమ్ర అఫ్సిన్ 437, బి.అక్షయలక్ష్మి 436, భవ్యశ్రీ 434, కెయామిని 434, సాత్విక 434, కె.రాజేష్ 434 , కె.ఇందు 432, అఖిలాండేశ్వరి 432, గేయశ్రీ 432, అఖిల 432 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో ఎ.బన్ని 463, జి.హర్షిత 462, శ్రీవర్షిని 462, దివ్యశ్రీ 460 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం సిఇసి లో ముస్కన్ 406 మార్కులు సాధించారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వీరిని ప్రోత్సహించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపాల్స్ ఎ.శ్రీధర్, బి.మధుసూదన్ గుప్త, డైరెక్టర్లు డా.పి.జగదీశ్వర్, డా.జి. వరప్రసాదరావు, డా. బి. నాగేశ్వరరెడ్డి, డా.ఎల్. సత్యనారాయణరెడ్డిలను శాలువా, పూల బొకేలతో అభినందించారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన సివి రామన్ విద్యార్థులు

- మరోసారి సత్తా చాటిన సివి రామన్ కళాశాల
- ప్రతి ఏటా సివి రామన్ విద్యార్థుల మార్కుల మోత
- విద్యార్థులను అభినందించిన కళాశాల యజమాన్యం



సివి రామన్ విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యజమాన్యం

**వనపర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఆదివారం ప్రకటించిన ఐపిఇ 2026మొదటి, ద్వితీయ సంవత్సరము ఫలితాలలో సి.వి రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ విజయ పరంపరను ఈ సంవత్సరము ఫలితాలలో కూడా కొనసాగించారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించడం సి.వి. రామన్ కే సాధ్యం. మా కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో మంచి ఫలితాలను ఫలితాలను సాధించటం జరిగిందని. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోలో మా విద్యార్థులు ఘనమైన ఫలితాలను సాధించినందుకు వారికి వారి తల్లితండ్రులకు, అందుకు కృషి చేసిన అధ్యాపక బృందమునకు, శుభాభినందనలు తెలియజేసినకళాశాల యజమాన్యం. ఈ సందర్భంగా అద్భుతమైన ఫలితాలను సాధించినందుకు కళాశాల యాజమాన్యం విద్యార్థులను, పూలబొకెలతో అభినందనలు తెలియజేశారు. సివి రామన్ విద్యార్థులు అన్ని గ్రూపులలో సాధించిన మార్కులు900 పైగా మార్కులు 133మంది విద్యార్థులు సాధించడంజిల్లా రికార్డు. (ఎంపిసి) 993, వి.మేఘన 992, కె.అక్షయ992, హన్సి 992, సానియా 992, ఎం.స్వాతి 991, ఇ. శ్రావణి 989, శ్రీహర్ష రెడ్డి 988, పిజి తనుశ్రీ 988, కె.కార్తీక్ 988, హెచ్. సాగర్ (బైపిసి॥) 991, సి.లక్ష్మీనారాయణ 986, పి. సూర్య వర్షిణి 979, మధుమోహన్‌రెడ్డి 979, జి. కావ్య (ఎంఇసి॥)983 వి.నందిని 967 సి. జ్ఞానేశ్వరి (సిఇసి)884, ఆర్. వైష్ణవి 828, రామాంజనేయులు 400 పైగా మార్కులు 131 మంది విద్యార్థులు సాధించడం జిల్లా రికార్డు. (ఎంపిసి1) 468 కె.నవ్య సుధా, 468 ఏ.కావ్య, 467 మనస్విని, 467 జయ సూర్య, 467 నరసింహ, 467 సుమన్, 466 శ్రావణి, 465 అక్షయ, (బైపిసి1) 433 మురళికృష్ణ, 427 అభిలాష్, 423 హారిక (ఎంఇసి1) 489 రాకేష్ నాయుడు, 475 గురు ప్రసాద్, (సిఈసి1)479 కె. శివకుమార్, 475 కె.అనిల్, 466 బోజేష్ లు అత్యుత్తమ మార్కులు సాధించారు. విద్యార్థులకు కళాశాల యజమాని శాలువా పూల బొకేలతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డా. కె.వీరయ్య డైరెక్టర్స్ శ్రీ వెంకటేశ్వర్లు శ్రీ కుమారస్వామి. ప్రిన్సిపాల్ జి.యస్.యస్. ప్రకాశ్, సీనియర్ అధ్యాపకులు యస్. వెంకటరమణ, జమీర్ ఖాన్, మల్లిఖార్జున్, వెంకటేశ్వర్‌రెడ్డి, లింగస్వామి, శ్రీధర్, చంద్రశేఖర్, హనుమంతరావు, మనివర్ధన్, మహేందర్, రమేష్, శేఖర్ గౌడ్, మహేష్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చాటుకున్న విద్యార్థులు



లోకేశ్వరి, ఎంపీసీ (929)



కీర్తన, బైపిసి (881)



సుధాకర్, బైపిసి (930)

**లింగాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ఫలితాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరుస్తూ అత్యుత్తమ ఫలితాలను సాధించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ లో ఇంటర్ సెకండియర్ బైపిసి 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ గ్రూప్ యందు సాయికుమార్ 1000కి గాను 894 మార్కులు సాధించి సత్తా చాటారు. అభిలాష్ సీనియర్ ఇంటర్‌లో 891/1000, అదే విధంగా సుధాకర్ ఇంటర్ సెకండియర్ బైపిసి గ్రూప్‌లో 930/1000 సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. అదే విధంగా కేజీబీవీ బాలికలు ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో లోకేశ్వరి 1000 మార్కుల గాను 929 సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఇంటర్ సెకండ్ ఇయర్ బైపిసి లో కీర్తన 881/1000 సాధించింది. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ గ్రూప్లో తేజ 470 కుగాను 445మార్కులు పొంది ప్రావీణ్యాన్ని సాధించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ నందిని 424/470 మార్కులను సాధించినట్లు ప్రిన్సిపల్ శారద తెలిపారు. చదువులో ప్రతిభ కనబరిచి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అభినందించారు. మెరుగైన పడితాలు ఫలితాలు సాధించడం పట్ల టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ శ్రీను, కేజీబీవీ ఎస్.శారద, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

### మహాత్మా జ్యోతి బాపూలే బిసి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కెటిదొడ్డి ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండలానికి సంబంధించిన ర్యాలంపాడు రిజర్వాయర్ సమీపంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ భవనాల్లో ఉన్న మహాత్మా జ్యోతి బాపూలే బిసి జూనియర్ కళాశాలలో "రెండవ సంవత్సరం "ఫలితాల్లో 100, శాతం ఉత్తీర్ణత ,మొదటి సంవత్సరం ఫలితాల్లో "97 శాతం" ఉత్తీర్ణత రావడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ రెండ వ సంవత్సరంలో "బైపిసి"గ్రూప్ లో 1000 మార్కుల కు "968" మార్కులు సాధించిన అనీంద్ర, "యం పి సి"గ్రూప్ లో "1000" మార్కులకు 957 మార్కులు సాధించిన ఈరన్న, "ఏసిపి" గ్రూప్‌లో "1000" మార్కులకు 943 మార్కులు సాధించిన నిరంజన్, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు 463 మార్కులు సాధించిన తేజ బైపిసి గ్రూప్‌లో 440 మార్కులకు 428 మార్కులు సాధించిన రామ్ చరణ్ ఏసిపి గ్రూప్ లో 500 మార్కులు గాను 478 మార్కులు సాధించరాని ప్రిన్సిపాల్ కే.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, ఏటీపీ మోజేష్ దయసాగర్ డిడబ్ల్యూ అశన్న ,కళాశాల లెక్చరర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

## శ్రీరంగాపూర్ జూనియర్ కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ కేజీబీవీలో ప్రథమ సంవత్సరం విద్యా ర్థులు 91, ద్వితీయ సంవత్సరంలో 88తో, ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మొదటి సంవత్సరం విద్యార్థులు 45.45 ద్వితీయసంవత్సరంలో 87.5అద్భుతమైన ప్రతిభను కనబరిచినట్లు కేజీవీబీ కళాశాల ఎస్ఓ వాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మోజెస్ తెలిపారు.

## సిద్దయ్యపల్లిలో పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్



**భూత్పూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ఆదివారం భూత్పూర్ మున్సిపాలిటీ ఒకటోవార్డు సిద్దయ్య పల్లిలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. యువతను క్రీడల్లో ప్రోత్సాహించేం దుకు ఉద్దేశించిన ఈ ఖేల్ మహోత్సవ్‌ను బీజేపీ జీఎస్ గడ్డం విజయ్‌కుమార్, ఆరోవార్డు కౌన్సిలర్ కెంద్యాల శ్రీనివాసులు ప్రారంభించారు. ఖేల్ మహోత్సవ్‌లో వివిధ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులను కౌన్సిలర్ కెంద్యాల శ్రీనివాసులు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఫారూక్‌తో పాటు నాయకులు రాజ్‌గోపాల్‌రెడ్డి, సదానందం ఇతర నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## పండిత్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్-2026

### రెండు రోజుల కార్యశాల విజయవంతం

**నారాయణపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** నారాయణపేట నియోజకవర్గం మరియు మండల స్థాయి కార్యకర్తల కోసం నిర్వహించిన పండిత్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్ 2026 రెండు రోజుల కార్యశాల సమావేశం జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి, మాజీ జిల్లా అధ్యక్షులు పగడకుల శ్రీనివాస్ ముఖ్య వక్తలుగా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్వేతా యాదవ్, వైస్ చైర్మన్ మంజులా, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, రాష్ట్ర, జిల్లా నాయకులు బూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యశాలలో పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, కార్యకర్తల పాత్ర వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## ఆయుర్వేద ఆసుపత్రిపై నిర్లక్ష్యం

- రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి
- సిపిఐ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్

**నారాయణపేట, ఏప్రిల్12 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని సిపిఐ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ ఆరోపించారు. ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన డాక్టర్ వరంగల్ జిల్లాలో డిప్యుటేషన్‌పై కొనసాగుతూ, జీతం మాత్రం కోటకొండ ఆసుపత్రి పేరుతో తీసుకుంటున్నారని ఆయన విమర్శించారు. గత మూడు నుంచి నాలుగు సంవత్సరాలుగా ఆసుపత్రి పర్యవేక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుండగా, ఆయుర్వేదిక్ వైద్య అధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజలకు అందించాల్సిన మందులు కాలం చెల్లిపోయి ఉపయోగించలేని పరిస్థితికి చేరుకున్నాయని తెలిపారు. ప్రభుత్వం లక్షల రూపాయలతో కొత్త భవనం నిర్మించినప్పటికీ, కనీస సిబ్బంది నియామకం లేకపోవడం విచిత్రమని అన్నారు. ఒకప్పుడు కోటకొండలో ప్రజలకు మంచి సేవలు అందించిన ఈ ఆసుపత్రి, ప్రస్తుతం చెడు కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు సమీపంలో ఉన్నప్పటికీ ఆసుపత్రి పరిస్థితిని పట్టించుకోకపోవడం వారి పనితీరుకు నిదర్శనమని కాశీనాథ్ విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి రెగ్యులర్ డాక్టర్, ఫార్మసిస్ట్, అటెండర్‌ను నియమించి కోటకొండ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం



బార్ అసోసియేషన్ అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** పాలమూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ఆనందరావుని, ప్రధాన కార్యదర్శి డబ్బుల నరసింహారెడ్డిని ,కార్యవర్గ సభ్యులను రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ,సీనియర్ న్యాయవాది ఒబెతుల్లా కొత్వాల్ , ఆయన కుమారుడు కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్‌లు ఆదివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డితో కలిసి ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెతుల్లా కొత్వాల్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణనే ప్రభుత్వం లక్ష్యమని అందుకే రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రక్షణ చట్టాన్ని మన సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారాని అన్నారు. మహబూబ్‌నగర్ బార్ అభివృద్ధికి కృషి చేయాలని నూతన అధ్యక్ష కార్యదర్శులకు సూచించారు. పాలమూరు బార్ అసోసియేషన్‌కు సేవలందించేందుకు మేము ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కల్చరల్ సెక్రెటరీ శేషిబాబు, కార్యవర్గ సభ్యులు మహేష్ కుమార్, విష్ణు వేద, శ్రీకర్ శర్మ ,ఝాన్సీ టి.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో మూడు గేదేలు మృతి



మృతి చెందిన గేదే వద్ద రోధిస్తున్న భార్యభర్తలు

**కల్వకుర్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** సుద్దకల్ గ్రామానికి చెందిన పుట్ట కిష్టయ్యకు చెందిన మూడు పెద్ద గేదేలు అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. బాధితుడు కిష్టయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజువారిగానే ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో గేదేల కు కుర్తి తాపారు. కుర్తి తాపిన కొద్దీ సేపటికే గేదేలు ఇబ్బంది పడుతూ మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన గేదెలు (బర్రెలు) విలువ సుమారుగా 3 లక్షల రూపా యలుగా ఉంటాయని, బ్రతుకుతెరువు కోసం అప్పు చేసి కొన్న గేదేలు ఇలా చనిపోవడంతో బాధితులు గుండెలు పగిలేలా విలపిం చారు..ఈ ఘటనకు సంబంధించి పశుశాఖ అధికారులకు సమా చారం అందించగా వారు వచ్చి పరిశీలించారు...అనంతరం కుర్తి నీరు, పశువుల నుంచి బ్లడ్‌ను శాంపిల్ తీసుకొని ల్యాబ్‌కు పంపి స్తామని తెలిపారు...విష ప్రయోగమా, మరే ఇతర కారణాలు అనే కారణం తెలుస్తుందని డాక్టర్ తెలిపారు.

## పుస్తె మెట్టలు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



పెళ్లి వేడుకకు పుస్తే మెట్టలు అందజేస్తున్న వెంకటేష్ యాదవ్

**ఎర్రవల్లి ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండల పరిధిలోని పుటాన్ దొడ్డి గ్రామానికి చెందిన చాకలి విజయలక్షి మ్మ, చాకలి లక్ష్మ న్న కుమారుడు మహేష్ సహస్ర వివాహా వేడుకకు పుస్తె మెట్టలు అందజేసి, ఆశీర్వదించారు. ఎర్రవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మున్సిపల్ కౌన్సిలర్ అన్వర్

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**కొల్లాపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరైన లబ్ధి దారులతో కలిసి నిర్మాణ పనులకు కొల్లాపూర్ మున్సిపల్ 08వ వార్డు కౌన్సిలర్ అన్వర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకగొప్ప పథకమని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్రంలో, మన నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ, నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు లు పూయిస్తున్న మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నాయకత్వం కొల్లాపూర్ కే గర్వకారణం అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు విడతల వారిగా వస్తాయని ఎవరూ అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరగిరి గ్రామ ఉప సర్పంచ్ రాఘవేంద్ర, యువనాయకులు ఖాద్రీ, వార్డు యువకుల బృందం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ నాగేశ్వర్

**ధన్వాడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని యంనోనీపల్లి గ్రామంలో యంనోనిపల్లి వెంకటమ్మ - సిద్ధప్ప దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బోయ నాగేశ్వర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఎన్.సిద్ధప్ప, వార్డ్ మెంబర్లు, గ్రామ సీనియర్ నాయకుడు నవాబియా నక్కరాజు, బి.తిమ్మయ్య, చైర్మన్ నర్సింలు, పూజారి రాజు, ఉండెకోడ్ నర్సప్ప, బోయరాజు, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని వెంకటమ్మ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్నఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు ఎంతో ఉపయోగపడు తోందని స్వంత ఇల్లు కల కలగానే మిగలకుండా సాకారం చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇలాంటి పథకాలు ఆశాకిరణంగా మారుతున్నాయని గ్రామ నాయకులు పేర్కొన్నారు. వెంకటమ్మ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమకు ఇల్లు కల్పించినందుకు ప్రభుత్వానికి గ్రామ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**ఎర్రవల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్య దర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ఇంటి యజమాని మహేష్ నాయుడు మరియు సుజాత మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు స్వాగతం పలికారు సంపత్ కుమార్ ఇందిరమ్మ ఇంటియజమానులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారం ఉండి ఏ గ్రామా నికి, నిరు పేదలకు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు అని మండిపడ్డారు. అభివృద్ధికి అడ్డుపడకండి అల్లంపూర్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్పల్లి నర్సిరెడ్డి ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలు తీర్చిన సర్పంచ్



సొంత నిధులతో బోరు వేయించిన సర్పంచ్ పుల్యా

**బిజినేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రజల తాగునీటి కష్టాలను తీర్చిన నాయకులను వ్యక్తులను కూడా అపర భగీరథుడుగా ప్రజలు కీర్తిస్తారు. లట్టుపల్లి పరిధిలోని మీట్యా తండా సర్పంచ్ ఇస్లావత్ పుల్యా భీముని తండాలో ఎన్నో ఏళ్లుగా నెలకొన్నకఖీన్నీటి ఖికష్టాలు తీర్చిఆపద్భాంధవుడుగా నిలిచారని తండావాసులు కొనియాడుతున్నారు. గత కొన్ని రోజులుగా తీవ్ర తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న తరుణంలో సొంత ఖర్చులతో బోరు వేయించి ప్రజల కష్టాలను తీర్చాడు. గత సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆడబిడ్డ వివాహం జరిగితే ఐదు వేల రూపాయలు, గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరైనా మరణిస్తే బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయంఅందించి బాధిత కుటుంబాలకుఅండగా నిలుస్తున్నాడు. మారుమూల గిరిజన ప్రాంతంలోని సర్పంచ్ పుల్యాను ఆదర్శంగా తీసుకొని ఆయా గ్రామాలసర్పంచులుఆదర్శంగానిలవాలనితోటిగ్రామాలప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో.. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల హవా




**దేవరకద్ర, ఏప్రిల్12 ప్రభాతవార్త:** 2025 ,26 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను వెల్లడించారు. వెలువడిన ఫలితాల లో దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఊర్మిళదేవి తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఊర్మిళ విద్యార్థులను అభి నందించారు. ప్రిన్సిపల్ విద్యార్థుల ఫలితాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఊర్మిళఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో కేజీబీవీల విద్యార్థినుల ఘన విజయం

### ఇంటర్ ఫలితాల్లో 86 శాతం ఉత్తీర్ణత, 900 మార్కులపైగా సాధించిన 85 మందికి పైగా బాలికలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల (కేజీబీవీ) విద్యార్థినులు ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వ కారణంగా నిలిచారు. నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని కేజీబీవీ విద్యార్థినులు ఉత్తీర్ణత శాతంలో మంచి ప్రదర్శన నమోదు చేశారు. జిల్లాలోని 11 కేజీబీవీలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 509 మంది విద్యార్థినులు హాజరయ్యారు. వీరిలో 438 మంది విద్యార్థినులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. దీంతో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో మొత్తం 86 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో ప్రత్యేకంగా 85 మందికి పైగా విద్యార్థినులు 900కు పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటూ ఈ స్థాయి మార్కులు సాధించడం పట్ల ఆయా కేజీబీవీల ప్రత్యేక అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రథమసంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా కేజీబీవీ విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు. జిల్లాలోని 20 కేజీబీవీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 1024 మంది విద్యార్థినులు హాజరుకాగా, వీరిలో 792 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో ప్రథమ సంవత్సరంలో 77 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు జిల్లా పర్యవేక్షణ అధికారిని శోభారాణి వెల్లడించారు. ఈ ఫలితాల్లో 150 మందికిపైగా విద్యార్థినులు 400కు పైగా మార్కులు సాధించడంవిశేషంగా నిలిచింది. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం, కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక బోధనా విధానాల కారణంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని కేజీబీవీ పర్యవేక్షణ అధికారి శోభారాణి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ విద్యార్థినుల ఈ ప్రతిభను అధికారులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామీణ బాలికల విద్యలో కేజీబీవీల పాత్ర మరింత బలోపేతమవుతోందని ఈ ఫలితాలు స్పష్టంగాచూపిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ విజయంతో కేజీబీవీ విద్యార్థినులు ఉన్నత విద్యవైపు ముందడుగు వేస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా బాలికలను ఉన్నత చదువులకు సిద్ధం చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 82 నమోదు కాగా, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 75 ఉత్తీర్ణత శాతం నమోదయినట్లు ఆమె తెలిపారు.

# రాష్ట్రస్థాయిలో రావూస్ విద్యార్థుల ప్రభంజనం

**వనపర్తి, ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో రావూస్ కళాశాల విద్యార్థులు మరోమారు ప్రభంజనం సృష్టించింది. (ఐపిఇ 2026) ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు సాధించిన రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో ఎం.హర్షిత శ్రీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ 1000 మార్కులకుగాను 996 మార్కులు సాధించింది. యం.అక్షయ994, రిష్మ బేగం 994, బి.సంతోష్ నాయుడు 993 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో యం గీతాంజలి 994 జిల్లా మొదటి ర్యాంక్ సాధించారు. టీ.రాధ 991, బి.గోవిందమ్మ 990 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంఇసి లో పి. కీర్తన 979, అయోషబేగం 975 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సిఇసిలో ఎండి ఫరూక్ ఖాన్ 955 మార్కులు సాధించారు. (ఐపిఇ 2026) ప్రథమ సంవత్సరంలో రావూస్ విద్యార్థులు సాధించిన రాష్ట్ర స్థాయి మార్కులు ఎంపిసి మొదటి సంవత్సరంలో కె. ప్రణయ తేజ 468, ఎం.లావణ్య 468, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదటి ర్యాంకులు సాధించారు. వి.భార్గవి 467, ఎన్.భవిష్య 467, అలేఖ్య నందిని 467, నాగేంద్ర 467, శిల్పరెడ్డి 467, తేజశ్రీ 466, కె.శ్రీకాంత్ 466, జియాయుద్దీన్ 466, షేక్ మాజ్ 466, బి.వినయ్ 465, అభిశ్రేయని 465, జ్యోత్స్న 465, స్పందన 465, ఇ.రిషిత465, పి.నందిని 464, బి.ఇందు464, వై.రాజేష్ 462 మార్కులు సాధించారు. బైపిసి మొదటి సంవత్సరంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు భీమేష్ 438, బి.అశ్విని 437, కీర్తి 436, హేమంత్ 434, యం.ఇందు 432 మార్కులు సాధించారు. ఎంఈసి మొదటి సంవత్సరంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎం.చార్లెస్ 496, పి.అక్షయ 494, జూనియర్ సిఇసిలో సుధాన్య 473 మార్కులుసాధించారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్, ఇ.రామ్ కుమార్, యాజమాన్యసభ్యులుఎ.శ్రీనివాసులు, కె. శ్రీనివాసులు, పి.అమరేంధర్‌రెడ్డి, బి.రమేష్‌రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.




విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

# వాగ్దేవి విజయకేతనం

### విద్యార్థులను అభినందించిన కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నేడు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు. ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ భాగంలో భరత్ కృష్ణ 468 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్, సంజన 467 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసివిభాగంలో సిద్ర ఫాతిమా 438 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించారు. అలానే కాన్స తబస్సుమ్ 437 మార్కులతో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ భాగంలో ఆస్పియా తబస్సుమ్ 994 మార్కులు, వైశాలి 993 మార్కులు, అమీనా మరియమ్ 991 మార్కులు, కౌశిక్ 991 మార్కులు, బైపిసి విభాగంలో అనువర్షిత 993 మార్కులు, ఉమామ్ అనమ్991 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికిఅధ్యాపకులు అందరూ కూడా ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ తో నాణ్యమైన బోధన అందించి విజయం సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, నాగేందర్, సతీష్ రెడ్డి, రఘువరన్ రెడ్డి, నరేష్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతినందన్ రెడ్డి, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య, యాకూబ్ రత్నాకర్, హుస్సేన్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి, అధ్యాపక బృందం

# రాజాపూర్‌లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

- అరికట్టకపోతే ఆందోళనలు తప్పవు
- రాజాపూర్ సర్పంచ్ కావలి రామకృష్ణ



రోడ్డు ప్రమాదంలో ధ్వంసమైన కారు

**రాజాపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నందున నిత్యం ఏదో ఓచోట రోడ్డు ప్రమాదం సంభవిస్తూ క్షతగాత్రులుగా మారుతున్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోలు పంపు ముందు గల జాతీయ రహదారిపై ట్రాక్టర్ మలుపు తిరుగుతుండగా ఓ స్కార్పియో కారు సడెన్ బ్రేకు వేసింది. దీంతో వెనుకాలే వస్తున్న ఓ మారుతి డిజైర్ కారు స్కార్పియోను ఢీకొంది. దీంతో డిజైర్ కారులో ఉన్నవారికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలో కారు యజమానులు మాట్లాడుతూ రాజాపూర్ మండల కేంద్రంలోని కేశవరెడ్డి స్కూల్ ముందు జాతీయ రహదారిపై డివైడర్ ఓపెన్ చేయడం వల్ల తాము సబ్ రోడ్డు గుండా కాకుండా మెయిన్ రోడ్డు గుండా వచ్చామని ఇది కేవలం జాతీయ రహదారి అధికారుల తప్పిదమేనని వారి కారణంగానే ప్రమాదం జరిగిన్నట్లు బాధితులు పేర్కొన్నారు. గత ఇరవై రోజుల క్రిందట జరిగిన శ్రీరామనవమి రోజున రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కప్పెరి నారాయణ రెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఓ వాహనం ఢీకొనడంతో కాలు విరిగి ఇసుపత్రి పాలయ్యాడు. అంతకు ముందు నవాబ్‌పేట్ మండలానికి చెందిన ఓ వ్యక్తి రైల్వే స్టేషన్ సమీపంలోగల జాతీయ రహదారిపైవాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. బ్రిడ్జి నిర్మాణపనులు కొనసాగుతున్న క్రమంలోజాతీయ రహదారి అధికారులుఅన్ని రకాలజాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

**రహదారి అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు : సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు, రాజాపూర్ గ్రామ సర్పంచ్ కావలి రామకృష్ణ**



రాజాపూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి బ్రిడ్జి పనులను సంబంధిత అధికారులు, రహదారి సూపర్‌వైజర్, సిబ్బంది పర్యవేక్షించడం లేదు. ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోతూ, క్షతగాత్రులుగా మారుతున్నా వారిలో చలనం రావడం లేదు. మండల కేంద్రంలో సూచిక బోర్డులు, సిగ్నల్ లైట్లు, హైమాస్ట్ లైట్లు, స్టాపర్లు ఏర్పాటు చేయాలి. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ట్రాఫిక్ జామ్ అయినచో క్లియర్ చేసేందుకు సిబ్బంది కూడా సక్రమంగా లేరు. అధికారులు స్పందించకుండా ఇలాగే పనులను కొనసాగిస్తే సబ్ రోడ్డుగుండా వాహనాలను వెళ్లనివ్వం. ఎప్పటిలాగే జాతీయరహదారిపై వెళ్లాలి. సంబంధిత గుత్తేదారు. సంబంధిత అధికారులు, పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుని రాజాపూర్ మండల కేంద్రంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. లేని యెడల ప్రజలు రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సి వస్తుంది.

# టైలర్ ఉదయ్ కుమార్ ఉదారత

### అనాథ విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ

**జడ్చర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** వృత్తి రీత్యా టైలర్‌గా చాలీ చాలని సంపాదనతో జీవనం సాగిస్తూ... నిరాశ్రులైన విద్యార్థులకు ఉచితంగా దుస్తులను కుట్టించి పంపిణి చేస్తున్న టైలర్ ఉదయ్ కుమార్ సేవలు అమోఘమని పలువురు ప్రముఖులు అభినందించారు. జడ్చర్ల లోని అనురాగిణి అనాథ ఆశ్రమానికి చెందిన విద్యార్థులకు జడ్చర్ల కు చెందిన టైలర్ ఉదయ్‌కుమార్ ఆర్ట్ టీచర్ నర్సింహా సహకారం వస్త్రాలను సేకరించి తన వృత్తి నైపుణ్యం తో సొంతంగా కుట్టి పంపిణి చేశారు. ఉదయ్ కుమార్ కుట్టిన దుస్తులను బాదేపల్లి లోని అనూరాగిని ఆశ్రమంలోనిఅరక్షిత పిల్లలకు (ఫార్మల్ డ్రెస్సెస్ )వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, జ్ఞాన వికాస భారతి ఫౌండర్ బ్రహ్మచారి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్, అనురాగిని ఆశ్రమ నిర్వాహకుల చేతుల మీదుగా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత రెడ్ మెడ్ తరం దుస్తులు ధరించడంతో కుట్టు మిషన్ దారులు జీవన మనుగడను కొనసాగించలేక కష్టకాలంతో జీవిస్తున్న తరుణంలో కుడా ఉదయ్ కుమార్ సేవ భావంతో తన వృత్తి ద్వారా అనాథ పిల్లలకు ఉచితంగా బట్టలుకుట్టి ఇవ్వడాన్ని అభినందిస్తూ ఉదయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఉదయ్ కి తనపూర్తి సహకారం ఉంటుందని మోహన్ ఉద్ఘాటించారు. అనురాగిణి ఆశ్రమ నిర్వాహకులు మోహన్, దత్తు, గోపాల కృష్ణ, అకౌంట్స్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, జ్ఞాన వికాస భారతి మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయకుమార్, కార్యదర్శి మల్లస్వామి, కోశాధికారి శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ జయ శ్రీ పాల్గొన్నారు.



అనాథ విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ఉదయ్‌కుమార్

# స్టేట్ రెండో ర్యాంకు సాధించిన జడ్చర్ల విద్యార్థిని

### ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 468 మార్కులు సాధించిన సంజనా రెడ్డి



ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచిన సంజనా రెడ్డి

**జడ్చర్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణానికి చెందిన విద్యార్థిని ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జడ్చర్ల పట్టణంలోని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, నాగేశ్వరరెడ్డి దంపతుల కూతురు సంజనరెడ్డి హైదరాబాద్‌లోని ఎక్సలెన్షియ కళాశాలలో చదువుతున్నది. ఆదివారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 470 మార్కులకుగాను 468 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు పలువురు జడ్చర్ల పట్టణవాసులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

### ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ఎంజెపి నర్వ ఎల్లమ్మ కుంట మక్తల్ గురుకుల కళాశాల విద్యార్థులు

**మక్తల్ టౌన్, ఏప్రిల్12 ప్రభాతవార్త :** బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తెలంగాణ వారు ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంజెపి నర్వ ఎల్లమ్మ కుంట బాలికల కళాశాలలో బాలికలు తమ ప్రతిభను చాటారు. బైపిసి మొదటి సంవత్సరం కె.రాధిక తండ్రి శ్రీనివాసులుయాంకి 435/440 మార్కులు సాధించింది. ఎంపీసీ మొదటి సంవత్సరం జి.మౌనిక తండ్రి జి.మైదు 460/470 సుమలత తండ్రి మల్లేష్ మెట్టపల్లి అలాగే బైపిసి ద్వితీయ సంవత్సరం సి. కృషి తండ్రి కృష్ణ 988/1000 ఎంపీసీ ద్వితీయ సంవత్సరం జె.మౌనిక, జే.శివప్ప 985/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాల విద్యార్థినిలు మెరుగైన ఫలితాలను సాధించారు. కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి కళాశాల ప్రధానాచార్యులు హార్థిక శుభాభినందనలు తెలియజేశారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తమ భవిష్యత్తుని గొప్పగా తీర్చిదిద్దుకోవాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

# అభ్యాస్ కాలేజ్ విద్యార్థుల ఘన విజయం



ఇంటర్ ఫలితాలలో ఘనవిజయం సాధించిన విద్యార్థులు

**వనపర్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అభ్యాస్ జూనియర్ కాలేజ్ అభ్యాస్ జూనియర్ కాలేజ్ నుండి మరోసారి గర్వకారణమైన విజయాలు! మా విద్యార్థులు రాష్ట్రంలో అగ్రస్థానాలు సాధించడం మా నాణ్యతకు నిదర్శనం. టి.పద్మావతి (ఎంపిసి - 467/470) , సాయికిరణ్ (ఎంఇసి - 493/500), అనామికా కుమార్ (బైపిసి 435/440), ద్వితీయ సంవత్సరం తబసుం సుల్తానా (బైపిసి 992/1000) , టి. గౌతమి ( బైపిసి 992/1000) బి.రుశేందర్ (ఎంపిసి 983/1000) వి.సునిల్ (సిఇసి 960/1000), లాంటి ప్రతిభావంతులుఅభ్యాస్ నుండి విద్యాభ్యాసం చేపట్టి రాణించారు. జెఇఇ, నీట్, ఎప్‌సెట్, సిఏ/సిఎంఎ వంటి నేషనల్ మరియు స్టేట్‌లెవెల్ ఎగ్జామ్స్‌కుప్రిపరేషన్ చేసి ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి కోర్సులతో, మా బోధన ప్రమాణాలు అత్యుత్తమంగా ఉంటాయి. ప్రస్తుతం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి! లేటెస్ట్ గా వచ్చిన ఫలితాల్లో కూడా ఐఐటి, జెఈఈ లో కూడా మా 5 మంది విద్యార్థులు ఎంపిక అయినారు. మరియు సిఏ/సిఎంఎ లో కూడా 60 మందికి పైగాఅర్హత సాధించారు! అబ్బాయిలకు, అమ్మాయిలకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం కూడా కలదు... విజయవంతమైన భవిష్యత్తు కోసం వనపర్తి, బోడుప్పల్ బ్రాంచ్‌లను సందర్శించండి. వివరాలకు సెల్ నం: 9666949390, 9581424022.

# బెస్ట్ అవేలబుల్ స్కీమ్ రద్దును ప్రభుత్వం విరమించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి మంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలలో మూసివేయాలని పాఠశాలయాజమాన్యాలకు ప్రిన్సిపల్ సెక్రెటరి ద్వారా కలెక్టర్లకు ఉత్తరాలు పంపియడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో చదువుకునే 34వేలమంది విద్యార్థులు చదువుకోవడం అవకాశం లేక చదువుకు దూరమైబజారుపాలు కావడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బాకీ పడిన రూపాయలు మొత్తం చెల్లించి దళిత గిరిజన విద్యార్థుల చదువుకొనే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడలవిద్యార్థుల తల్లిదండ్రుల తరపున ప్రభుత్వం పై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఇంటర్ ఫలితాల్లో రిషి విద్యార్థుల ప్రభంజనం

### ఎంపిసి, బైపిసి విభాగాల్లో రికార్డు స్థాయి ఫలితాలు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రిషిజూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించారు. ఎంపిసి, బైపిసి విభాగాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో రికార్డు స్థాయి ఫలితాలు నమోదు అయ్యాయి.

**ప్రథమ సంవత్సరం ఫలితాలు:**

**ఎంపిసి విభాగం:** యు.వినయ్ కుమార్ గౌడ్ 468/470 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. వేణుమాధవ్ రెడ్డి, జి. అంకిత్, జి. మాధురి, ఎ. కార్తీక్ రెడ్డి, సృజన విద్యార్థులు 467 మార్కులతో ప్రతిభ చాటారు.

**బైపిసి విభాగం:** కె. అక్షిత, తానియా మహమూద్ 438/440 మార్కులతో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. శ్రావణి, భవిత, సౌమ్య, సురేంద్ర చక్రవర్తి, అక్షిత, ఆయేషా జువా, అఖిల ,అశ్లేష యాదవ్, మౌనిక, రిషిత, నాగ సాయి వైష్ణవి, మైవిన్, కె. మీనాక్షి సహా 14 మంది విద్యార్థులు 437 టాప్ మార్కులు సాధించారు.

**ద్వితీయ సంవత్సరం ఫలితాలు:** ఎంపిసి విభాగం: ఎం. భావన 995/1000 మార్కులతో రికార్డు స్థాయి ఫలితం సాధించారు. మొహమ్మద్ అశ్వాక్ అహ్మద్, సయ్యద్ మిస్బావుద్దీన్, శ్రీవిద్య 992 మార్కులు సాధించగా, కోటేశ్వర్ 990 మార్కులు సాధించారు.

**బైపిసి విభాగం:** అఫ్సా మోయిన్, పి.గాయత్రి , అమూల్య ఈ ముగ్గురు విద్యార్థులు 994/1000 మార్కులతో అగ్రస్థానాన్ని పంచుకున్నారు. ఫారియా, ఫాతిమా కదీర్ 993 మార్కులు సాధించగా, నందిని రెడ్డి, వైశాలి 992 మార్కులు, శ్రీనిధి 991, సృజన 990, సుమేరా బేగం 990 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్‌పర్సన్ చంద్రకళ వెంకట్ , డైరెక్టర్ వెంకటయ్య, డీన్ భూపాల్ రెడ్డి, అకాడమిక్ డీన్‌కళ్యాణ్ బాబు, ప్రిన్సిపాల్స్ రాఘవేంద్రరావు, వెంకటరత్నం, ప్రసన్నకుమారి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కళాశాల డైరెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ తమ విద్యాసంస్థలోకార్పొరేట్‌స్థాయికి ఏమాత్రం తగ్గకుండా నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఉత్తమ విద్య అందించాలనే లక్ష్యంతోఈ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

